# వికసించని కమలం

బొలుకూరి శేషగిరిరావు



ముఖ్యమైన డాక్యుమెంటుకోసం బీరువాలూ, పెట్టెలూ అన్నీ గాలిస్తున్నా. లాజర్నల్‌లోంచి చిన్న ఫోటో క్రిందపడింది.

అది చూడంగానే షాక్ తిన్నవాడిలా నిశ్చేష్టుడనై పోయాను.

అది కమల ఫోటో.

అయిదు సంవత్సరాల క్రితం ఎవరికీ చెప్పకుండా అకస్మాత్తుగా మాయమైన— అమాయకురాలూ, అపూర్వ సౌందర్యవతీ, అయిన కమల కొద్ది నిముషాలు నాముందు ప్రత్యక్షమైంది.

* * *

ఇప్పటికి తొమ్మిదేండ్ల క్రితం — ఒకనాడు ఉదయం నేను ఆఫీసు కాగితాలు రాసుకుంటూ వుంటే — 'టకటకా' నాని స్లిప్పర్సు చప్పుడు చేసుకుంటూ వచ్చిందొక పదునేనిమిదేండ్ల జవ్వని.

అప్రయత్నంగా ఆమెకేసి చూశాను.

'నమస్తే' అని చేతులు జోడించి చిరునవ్వుతో నమస్కరించింది.

నేనూ నవ్వుతూ నమస్కారం అందుకొని, కుర్చీచూపించి కూర్చోమన్నా.

సన్నగా బక్కపల్చగా నాజూగ్గా వుంది. పండిన మొగలిపువ్వు రంగుగల వర్చస్సు — అందమైన కోలముఖం — ఉంగరాలు తిరిగిన కురులుగల పెద్ద తలకట్టు — సంపెంగ పువ్వులాంటి నాసిక — నవ్వితే సొట్టలుపడే బుగ్గలు — ముత్యాల్లా మెరిసే పలువరుస — ఆమెను ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాలనిపిస్తుంది.

'ఏమమ్మా? నీకు ఏమికావాలి?' అని అడిగా.

ఆమె మీననేత్రలను ఆడిస్తూ —

అన్నయ్యగారూ! నేను ఇక్కడ గరల్స్ హైస్కూలులో సెకండరీ గ్రేడు టీచరుగా జాయిన్ అయినాను. నాకు ఒక రూము కావాలి అంది.

'రూమెందుకమ్మా! ఒక్కదానవూ వుంటావా! చిల్లపిల్లవు. మీవాళ్ళ నెవరినైనా సాయం తెచ్చుకోరాదూ!

ఆమె ఒక నిట్టూర్పు విడచి — నాకు సాయం వచ్చేవారెవరూ లేరు అన్నగారూ! అమ్మ చిన్నప్పుడే పోయింది నాన్న రెండో పెళ్ళి చేసుకున్నాడు. నా చదువు పూర్తి అయేదాకా ఆమెతో ఎంతో బాధపడ్డాను. కట్నం యిచ్చి పెళ్ళి చేయటానికి ఆమె అంగీకరించక పోవటంతో — నా పొట్ట నేను పోసుకోవల్సి వచ్చింది.

'మీ అమ్మతరపు వారు ఎవరూ లేరా?'

మా అమ్మతరుపు వారు ఎవరూ లేరు. మా అమ్మ వాళ్ళనాన్నకు ఒక్కతే కూతురు. ఉన్న ఆస్తంతా మా అమ్మకే వచ్చింది. అది మా నాన్న చేతిలోకి వచ్చింది. చూడండి అన్నగారూ! ఈ కాలంలో చుట్టాల కంటే స్నేహితులే అప్తులు. నాకు ఇక్కడెవరూ క్రొత్త. మంచిచెడ్డలు తెలియని వయస్సు—ఏదో మీ ఇంటో ఒకచిన్న గదియిస్తే — మీ అమ్మాయిలా వుంటాను.' అంది ఆశగా చూస్తూ.

అప్పుడే కాఫీతెచ్చి టేబిలుమీద పెట్టి

క్రొత్తగా వచ్చిన అమ్మాయికేసి వింతగా చూస్తూ నిలబడి పోయింది మా ఆవిడ.

'విమలా యీ అమ్మాయికి కూడా ఒక కప్పు కాఫీ తెచ్చిపెట్టు' అన్నా.

'నేను యిప్పుడే త్రాగి వచ్చా'నంది.

కాని మెరుపులా చేతిలో కప్పుతో ప్రత్యక్షమైంది విమల — మొహమాట పడుతూనే కాఫీ తాగింది ఆమె.

విమలనుకూడా ఒకకుర్చీలో కూర్చోమన్నా, ఆ అమ్మాయి చరిత్రంతా చెప్పాను.

'మనకున్నవే నాలుగుగదులు — అందులో ఒకటిపోతే — మూడుగదులూ సర్దుకోటం కష్టం...చుట్టం పక్కం వస్తే పడుకోటానికి యిబ్బంది అవుతుంది.' అంది సన్నాయి నొక్కులతో విమల.

'చూడండి వదినగారూ!' నాకు పేరుకు గదిగాని నాకు సామాను ఏదీలేదు ఒక్క పెట్టె బెడ్డింగు మాత్రమే! వంట మాత్రం డాబ్రో ఏ చావడిలోనైనా కుంపటి మీద వండుకుంటాను. మీకు నావలన ఏ యిబ్బందీరాదు. మీ యిద్దరు పార్వతీ పరమేశ్వరులా వున్నారు. మీ అండవుంటే —నాకేభయమూ లేదని నాహృదయం చెబుతోంది. దయచేసి కాదనకండి' అంది ప్రాధేయ పూర్వకంగా.

'విమలా! ఆ అమ్మాయి చూస్తే చాల అమాయకురాలూ. మంచిదానిలా కనిపిస్తోంది. ఇంట్లో నువ్వూ, నేనూ తప్ప ఎవ్వరూ లేరు. చుట్టాలు ఏ ఏడాదికో, అర్నెల్లకో వచ్చి రెండురోజులు వుండిపోతారు. వారి రాకవల్ల ఏ యిబ్బందీ వుండదు. పాపం ఆమె అంతగా ప్రాధేయపడుతుందీ కాదనకు' అన్నా.

ఆ అమ్మాయి రెప్పలు ఆడిస్తూ ఆత్రుతతో — విమల ఏమంటుందోయని ఆశతో చూస్తోంది.

మా ఆవిడ ముఖం వికసింపజేస్తూ — 'అలాగే యిద్దరం సర్దుకుందాం. ఇవాళ చాలా మంచిరోజు — సాయంత్రంలోగా సామాన్లు తీసుకొని రా! అయితే నీపేరేమిటో చెప్పావు కావు' అంది.

ఆ యమ్మాయి మొహం ఆనందంతో వెలిగిపోయింది. విమల రెండుచేతులూ పట్టుకొని — మీరెంతమంచివారండి వదినగారూ! రెండు రోజులనుండీ రూముకోసం — ఎక్కేగుమ్మం — దిగేగుమ్మం— ఎవరూ లేదంటారు. ఈ వుద్యోగం వదులుకుందామన్నంత నిరాశ కలిగింది—కాని అన్నగార్ని, మిమ్మల్ని చూడగానే—నా ఆశ చిగురించింది. దానికి తగినట్లు మీరు ఆదరంతో ఆశ్రయమివ్వటం నా పూర్వజన్మ సుకృతం. నా పేరు కమల' అంటూ ఆనందభాష్పాలు రాల్చింది.

కమల ఆ రోజు సాయంత్రమే రిక్షాలో పెట్టె, బెడ్డింగు పెట్టుకొని వచ్చి దిగింది. ఒక గది శుభ్రంచేసి కమల కిచ్చింది మా ఆవిడ.

## అక్షరమాల

అల్పుడనైన నేను—ఆరాధింతును నిన్ను.
ఇంగితముతో నీవు—ఈక్షింపుము నన్ను.
ఉపాసించక నిన్ను— ఊరుకొందునే గాని
ఋత్విజులలో నెల — ౠపులేనివాడనౌదు
ఎందువలన నీవు—ఏమి పలుకకుందువు.
ఐనవారు ఎందరున్న— ఒదులుకోలేను నిన్ను
వోటు నే ఎన్నుకొని — ఔనని అనుకున్నా
అందరానివాడ— అః అః నీవె గొప్ప.
కండకావరములేదు నాకు—ఖలుడను కానునేను
గంగాధరుని మించిన— ఘనుడవును నీవె
ఙ తోత్రాయుగల — చతురతుడనుగాను
ఛందసుడమాత్రమే
జగమంతయు నీవు— ఝళిపించుచున్నావు
జ్ఞానము కలధా నాకు జగదీశా!
టక్కరివాడవునీవె — ఠక్కురుడవును నీవె
(నెలువు)
డబ్బాలుతోన—ఢంకా విన్నంతనె
ణదురు బెదురులేక నిలచేను నేను
తనయుడగునేను— థకధిం మని ఆడగ
దక్షుడగునీవు—ధగధగమని మెరవ
నమస్కరింపజాలనైతి.
పదములుకూర్చగలేను—ఫలితముఆశించగలేను
బంధవులు తెంచుకొనట్టి—భక్తుడను నేను
మధురానగరవాస— యందున్నావు ఈశ
రక్షకుడవు నీవె— లక్ష్మీ వల్లభ
వంటరివాడనునేను—శంకింపకు మున్ను
షష్ఠిపూర్తి జరిగిపోయె నాకు
సరస్వతి నీవైన—హాటము చేయుటలేదు.
ళకారము తెలుసున్న—క్షమింపుము నన్ను.

—కృతజ్ఞతలతో
(శ్రీమతి సరస్వతిగిరికి
—జటావల్లభుల దుర్గ

కమల మంచి చలాకైన పిల్ల: ఉదయము అయిదు గంటలకే లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తల దువ్వుకొని తెల్లని చీరా, జాకెట్టూ కట్టుకొని, అప్పుడే విడిచిన కమలంలా వుండేది.

మా యింటికి వచ్చిన వారం రోజుల్లోనే —మా విమలతో అన్యోన్యంగా మెలగుతూ —ఆమెకు యింటి పనుల్లో సాయం చేస్తూ —ఆమె అనురాగాన్ని అపారంగా చూరగొంది.

ఆమె కాఫీ వేరే కాచుకోటానికి సుతరామూ అంగీకరించకుండా మా యింట్లోనే కాఫీ త్రాగేటట్టు చేసింది విమల. ఆమె యింతకీ అంగీకరించకపోవటంతో— బియ్యం మాత్రం పుచ్చుకొని ప్రత్యేకంగా విమలే అన్నం వండేది. మిగతా ఆదరవులన్నీ మా యింట్లోనే.

కమల తెలివితేటలు గలదీ, సౌమ్యురాలు. బడినుండీ యింటికి రాగానే—ఏదో ఒక పుస్తకం తీసుకొని చదువుకునేది. ఆమె కంఠం చాల శ్రావ్యమైనది.

భారత, భాగవత, రామాయణ గ్రంధాలలోని పద్యాలు ఎంతో రమ్యంగా, మధురంగా చదివేది. ఏవరింటి పెత్తనాలు చేయకుండా—విమలతోనే కాలక్షేపం చేస్తుండేది. ఇరుగుపొరుగు అమ్మలక్కలకిది విడూరంగానూ, అమాయగనూ ఉండేది.

* * *

ఇలా రెండు సంవత్సరాలు గడచిపోయాయి. నిజంగా కమల నా సొంత చెల్లెలికంటే అభిమానంగా, ఆప్యాయంగా మెలిగేది.

రెండేళ్ళలో మా కొక పాపాయి పుట్టటం—దాని పోషణ భారమంతా కమల వహించటం—ఆ పాపకు ఆమెకు వీడని బంధం ఏర్పడటం జరిగింది.

అనుకోకుండా నా తమ్ముడు కాలేజీ చదువుకని ఊడిపడ్డాడు. అతనికి తప్పనిసరిగా ఒక గది కావాలి. పాపాయి పుట్టాక—దాని ఉయ్యాలలు ఆట పాటలతో యిల్లు చాలటంలేదు. అందుచేత తప్పనిసరిగా కమలను యింకొక యింటికి మారమని చెప్పాల్సి వచ్చింది. నువ్వంటే నువ్వని ఆమెకా సంగతి చెప్పలేకపోయాము. చివరకు తెగించి—నేనే ఎంతో బాధపడుతూ ఆమెకా సంగతి చెప్పాను.

పాపం! నడి నెత్తిమీద పిడుగు పడి నట్లయింది. బొమ్మలా నిలబడిపోయింది కొద్ది నిముషాలు, విమలను కౌగలించుకొని చిన్నపిల్లలా ఏడ్చింది. ఈ యిల్లు వదిలి పెడితే తన జీవితం దుర్భరమౌతుందని తనకు ఏదో కీడు మూడుతుందని హృదయం చెబుతోందని ఏడ్చింది.

ఆమెకు పరిస్థితులన్నీ విశదపర్చాం. ఆమె మానుండి దూరమౌతున్నందుకు మేమెంత బాధపడుతున్నామో వెల్లడించాం. మాకు దగ్గరలోనే ఒక పోర్షను చూచుకుంటే — రోజూ రాకపోకలకు ఆటంకం వుండదని నచ్చచెప్పాం.

చివరకు విమలా కమలా కలిపి రెండు వీధుల అవతలనున్న ప్లీడరుగారింట్లో ఒక గది బాడుగకు కుదిర్చారు. పాపం! వెళ్ళలేక వెళ్ళలేక — బలికివెళ్ళే మేకపోతులా వెళ్ళింది. ఆనాటి దృశ్యం ఇప్పటికీ నా కళ్లలో మెదలుతోంది.

* * *

కమల కాపురం వేరైనా ఉదయం సాయంత్రం మా యింటికివచ్చి మా పాపను ఆడించిపోయేది. పండగలన్నీ మా యింట్లోనే గడిపేది.

ప్లీడరుగారు మంచి ఆప్యాయపరులు. ఆయనకు నలభై ఏళ్ళుంటాయి. ధృడకాయుడు. భార్య కొంచెం స్థూలమైనా అందంగానే వుంటుంది. ఇద్దరు మగపిల్లలూ, నలుగురు ఆడపిల్లలు. ప్లీడరుగారి పెళ్ళాం కమలతో చాల జోస్తీగా వుండేదని విమల చెప్పేది.

ఆరు నెలల తరువాత కమల రాకపోకలు కూడా సన్నగిల్లాయి. మునుపు రెండు పూటలా వచ్చేది ఇప్పుడు రోజువిడిచి రోజు ఒకసారి పాపకోసం వచ్చిపోతుండేది.

నెలరోజులనుండి కమలజాడ తెలియటం లేదు. నిల్నుండి పాపాయి పుట్టినరోజు పండగని కమలను పిలవటానికి ప్లీడరుగారింటికి వెళ్ళింది విమల. కమల రెండు నెలలు సెలవుపెట్టి—ఆరోగ్యం బాగాలేదని ఏదోవూరు వెళ్ళి వారంరోజులైందని తెలుసుకొని నిరాశతో యింటికి వచ్చింది, విమల.

నెలరోజులైన తరువాత — ఒకనాడు నేను ఏదోకథను తీవ్రంగా వ్రాస్తుండగా పోస్టు బంట్రోతు ఒకకవరు తెచ్చి యిచ్చాడు. ఆత్రంగా కవరు చింపగనే కమల రాసిన లేఖ కనపించింది.

'ప్రియమైన అన్నయ్యా!

ఈ వుత్తరం మీకు వ్రాసి మీ మనస్సు నొప్పించకూడదని యిన్నాళ్లు జాప్యం చేశాను. కాని నేను ఇది నీకు తప్పనిసరిగా వ్రాస్తున్నాను. అలా నీకు వ్రాయకపోతే నీకు ద్రోహం చేసినదాననౌతానని నమ్మకం.

విధి లిఖితం తప్పింప నెవరి తరం. జీవితంలో కన్న తల్లిని కోల్పోయి—సవతి తల్లి నిరాదరణలో కృంగి కృశించిన యీ కమలాన్ని మీ దంపతుల అపూర్వానురాగముచే వికశింప జేశారు. మీ యిద్దరి అండలో ఈ అమాయకురాలు ప్రపంచంలోని మంచి చెడులను గుర్తించక — ప్రపంచమంతా మీ లాంటి అన్యుతహృదయులే వుంటారని భావించి మోసపోయింది.

ఏనాడైతే మీ అండనుండి నన్ను విడిపించారో ఆనాడే నా జీవితానందం నశించింది. నా జీవితనౌక తుఫానులో చిక్కుకుంది. అందుకే పెద్దలు సత్సంగం కావాలనీ, సహవాసదోషంవలన అనేక ఆపదలొస్తాయనీ యనుట నా పట్ల నిజమైంది.

ఏ దుష్ట ఘడియల్లో మీ యిల్లు విడిచానో అప్పటినుంచి శనిదేవత నా నెత్తికెక్కి తాండవమాడుతోంది. ప్లీడరుగారి భార్య మంచిదే. పిలలం - నన్ను అక్కా అక్కా అంటూ ఎంతో ఆప్యాయంగా వుండేవారు. కాని వారి తరహా వేరు.

ప్లీడరుగారి భార్యకూ బాగా చనువెక్కువ. నాకు పుస్తకాల పిచ్చి ఎక్కువగా వుండేది. ఆమె చాలా పత్రికలు తెప్పించేది. ఆమె కొనే పత్రికల్లో ఎక్కువభాగం సెక్సును గురించి వ్రాసిన వ్యాసాలూ, కథలూ వుండేవి.

మొట్టమొదట నేను ఆ పుస్తకాలు చూచి ఛీదరించుకొని, సంసార స్త్రీలు అలాంటి పుస్తకాలు చదువరాదని ఆమెతో వాదించేదాన్ని.

ఆమె చిరునవ్వుతో — 'పిచ్చిపిల్లా' పూర్వం ప్రబంధాల్లో వర్ణించిన శృంగార ఘట్టాలే నేడు యీ పత్రికల్లో వ్రాస్తున్నారు. కథలు చదవంగానే మనిషి పాడైపోవాలని లేక్కడుంది. పాశ్చాత్య దేశాల్లో సెక్సు గురించి ప్రతివారూ తప్పకుండా తెలుసుకోవాలంటారు. అలా తెలుసుకున్నప్పుడే స్త్రీ పురుషులు జాగరూకతతో వుండవచ్చు. అయినా ఏదీ చూడకుండా అపోహ పడకూడదంటూ ఒక చిన్నపుస్తకం చదవమని బలవంతం చేశారు.

అది చదివాను. అందు స్త్రీ పురుష అవయవ నిర్మాణము, భేదములు, స్త్రీ పురుషులు అన్యోన్యంగా వుండాలంటే ఏం చేయాలో మొదలగు విషయములు, ఆరోగ్య



స్తోత్రాలలో నిండివుంది. అది చదివాక అది మంచి పుస్తకమే యనిపించింది.

ప్లీడరుగారింట్లో నాకు బాగా చనువేర్పడింది. రాత్రిభాగంలో ప్లీడరుగారూ, వారి భార్యా, నేనూ కలిసి పేకాట, చదరంగం ఆడుకుంటూ వుండేవాళ్లం. ఆయన నేనంటే ఎంతో అభిమానంగా వుండేవారు.

ఒకరోజు అప్పుడే స్కూలునుంచి వచ్చాను. టేబిలుమీద అప్పుడే వచ్చిన శృంగార మాసపత్రిక వుంది. ఏమీ తోచకపోవటంతో — ఆ పత్రిక తీసుకొని నా గదిలోనికి వెళ్ళి ఎవరైనా చూస్తారనే భయంతో — తలుపులు బిగించా.

పుస్తకంలోని పేజీలు తిరగేస్తుంటే— అక్కడకూడా స్త్రీ పురుషుల దిగంబర చిత్రాలూ స్త్రీ పురుషులు ఒకరినొకరు కౌగలించుకొని చుంబించు కొంటున్న దృశ్యాలూ చూడగానే ఒళ్ళు జలదరించింది.

అలాంటి దృశ్యం చూట్టం తప్పని పుస్తకం అవతల పెట్టేనే కాని ఏమీ తోచటంలేదు. మనస్సు నిర్మలంగా ధృడంగా వుంటే అలాంటి దృశ్యాలు చూచినా ప్రమాదం లేదనిపించింది.

అందులో మొదటి కథ చదివా,

అది అంతా శుద్ధ బూతుమయం.

స్త్రీ పురుషుల ప్రేమ కలాపాలూ, కామక్రీడలూ వర్ణించాడు.

సిగ్గుతో మొహం కందిపోయింది.

శరీరం ఉద్రేకంతో వేడెక్కింది.

హృదయం గట్టిగా మందలించగానే ఆ పుస్తకాన్ని ఎవరూ చూడకుండా బల్లమీద పెట్టేశా.

కాని ఆనాటినుంచి నా మనస్సు నిలకడపోయింది. ఎంతో పట్టుదలగా భారత భాగవతాలు చదువుతున్నాయి. కాని మనస్సు చంచలమయ్యేది. భాగవతంలోని పేజీలలో బూతుబొమ్మలు కనిపించేవి, చివరకు నా దురదృష్టంవలన నేను దుర్బలురాలనై — దొంగతనంగా — అలాంటి పుస్తకాలను ఎవరూ చూడకుండా చదివి—తాత్కాలికోద్రేకానికి బానిస నౌతుండేదాన్ని.

ప్లీడరుగారి కుటుంబమంతా పెండ్లికి వెళ్ళిపోయారు. ఇల్లంతా నా స్వాధీనంలో వుంది. ఇహ స్వేచ్ఛగా పాత, కొత్త శృంగార పుస్తకాలన్నింటినీ దీక్షగా చదువుతుండేదాన్ని.

ఆరోజు ఆదివారం. బడిలేదు. సాయంత్రం సోఫాలో పడుకొని — ఎవరూ లేరనే


# స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

**ఎంత బిరుసైన కేశములనైనా మెత్తగా చేస్తుంది— వాటిని రోజంతా దువ్వినవి దువ్వినట్లు ఉంచుతుంది!**




మెత్తగా, అందమైన కేశములు...
ఆరోగ్యమైన, సువాసనగల కేశములు—
రోజంతా దువ్వినవి దువ్వినట్లుగా ఉంటాయి
స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్
ధర్మమా అని.

3 సైజుల సీసాలలో లభిస్తోంది.

**స్వస్తిక్** ఆయిల్ మిల్స్, బొంబాయి



ధైర్యంతో శృంగార పత్రికను చదువుతున్నాను. అందులోని ఘట్టాలను చదువుతుండగా నా శరీరమంతా వేడెక్కిపోయింది. రక్తమంతా మెదడులో జేరుకొని మోహం జేవురించింది. ఆ సమయంలో ఎవరితో నన్నా కామదాహాన్ని తీర్చుకోవాలని ఆరాట పడుతున్నా.

ఎప్పుడొచ్చారో తెలియదు. ప్లీడరుగారు నా పరిస్థితిని గ్రహించారు. ఆయినా ఉద్రేకానికి లోనైనట్లున్నారు.

'కమలా! పుస్తకాల్లో చదివి వంతోషిస్తే లాభమేముంది. క్రియానుభవంలోనే

# వికసించని కమలం

స్వర్గముంది' అంటూ నన్ను బలవంతంగా తన బాహువుల్లో యిరికించుకొని మండుతూన్న నా పెదవులమీద గట్టిగా ముద్దు పెట్టుకొన్నారు. వాని కబంధ హస్తాల్లోంచి విడివడడానికి ఎంతో ప్రయత్నించా —

పుస్తకం చదవటంలో కలిగిన ఉద్రేకం నాశనానికి దారితీసింది.

ఆ క్షణిక సుఖాన్ని అనుభవించిన తరువాత నిజాన్ని తెలుసుకొని — నిండు జీవితాన్ని నాశనం చేసుకున్నందుకు కుప్పలా కూలిపోయి విలపించా. ప్లీడరుగారు తన తప్పిదాన్ని గ్రహించి విచారపడ్డాడు.

ఆ రోజునుంచే — నా ఆశలు, ఆశయాలూ, భావిజీవితం అంతా నాశనమైపోయింది. స్త్రీకి పవిత్రమైన మానాన్ని కోల్పోయినాను. ఆరోజు నుంచి స్కూలు నుంచి రాగానే ఎవరితోనూ మాట్లాడకుండా తలుపులు మూసుకొని వెర్రిదానిలా ఏడ్చేదాన్ని.

* *

ఒక రాత్రి పండి నిద్రలోనుండగా ఎవరో నన్ను తన బాహువుల్లో బంధించటం చూచి ఉలిక్కిపడి లేచాను. ప్లీడరుగారు నన్ను ఆక్రమించుకొన్నారు. నేను భయంలో కంపిస్తూ 'బాబుగారూ' ఏదో పొరపాటన జరుగరాని పని జరిగిపోయింది. దానివలన నా జీవితం నాశనమైంది. ఇప్పుడు మరల నన్నా పాపకూపంలోనికి దించకండి. పెండ్లికాని కన్యకు గర్భం వచ్చిందంటే లోకంలో నేను జీవించలేను. మీ కాళ్ళు పట్టుకుంటానని ప్రబిమాలాను.

'కమలా! నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. నీవు ఎలాగూ నా వల్ల భంగపడ్డావు. నిన్ను ఆదుకునే భారం నాది. నీవు భయపడనవసరం లేదు. మన కలయిక వలన నీకు పిల్లలు పుట్టరు. నేను ఆరు నెలల క్రిందటే పిల్లలు పుట్టకుండా ఆపరేషను చేయించుకున్నాను. అంటూ బుజ్జగించి — నా అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని నన్ను లొంగదీసుకున్నారు.

* * *

ఎవరికీ తెలియకుండా మేము తరుచు కలుసుకుంటూ వుండేవాళ్లం. ఇలా ఆరు నెలలు గడిచిపోయాయి. నా వొంట్లో సుస్తీగా ఉన్నదని లేడీడాక్టరు వద్దకు వెడితే మూడోనెల గర్భిణియని తేలింది.

పిడుగు నెత్తిమీద పడినట్లయింది.

అన్యాయా! ఏవాడు నువ్వు నీ ఇంటి నుండి నన్ను తరిమివేశావో — అనాడే నేను దిక్కులేని అనాధనైతిని. తీరని ఏదో వేదనతో, దుఃఖంతో వచ్చి ఆ సంగతి ప్లీడరుగారితో చెప్పాను. ఆయన ముందు నమ్మలేక పోయాడు. తను ఆపరేషను చేయించుకున్నాననే భ్రమలో యీ పొరపాటు చేశాడు. చివరకు ఆయన నన్ను ఒప్పించుకొని — నేను రెండు నెలలు సెలవు పెడితే, దూరంలోని పట్టణంలో ఆపరేషను చేయించి, ఈ రహస్యం మనాడో ఇంటికి

## రసవర్గాలూ - గుణాలూ :

# శొంఠి

పురిటాళ్ళకు శొంఠిగుండను పథ్యంగా ఆలతరాల నుంచీ మనవాళ్ళు వాడుతున్నారు. పురిటాళ్ళకే కాక ఎవ్వరికైనా వాడొచ్చు!

శొంఠి కషాయం శరీరానికి బలాన్ని చేకూర్చి వీర్యవృద్ధి గావిస్తుంది. జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. కళ్ళకు తేజస్సునిస్తుంది. జ్ఞాపకశక్తిని వృద్ధి పొందిస్తుంది.

అరుచి, వర్ది, శ్లేష్మం, అగ్నిమాంద్యం, అజీర్ణం, వాతం, కఫవాతం, కడుపునొప్పి, జ్వరం, మలబద్ధం, కడుపుబ్బు, పీనస, ఉదరం, శ్వాస, కాస, మూలవ్యాధి, అన్ని రోగాలు, పాండువు, గ్రహణి, కడుపులోని బల్ల, శ్లీపద మనే ఏనుగుకాలు రోగం, కడుపులోని క్రిములు వీనిని హరిస్తుంది. విరేచనం గావిస్తుంది. ఆమవాతం రాకుండా ఆపుతుంది. చూర్ణపు మోతాదు 1/8 వ వంతు తులం మొదలు ½ తులం వరకు, రసం మోతాదు రెండు, మొదలు నాల్గు తులాల వరకు వయస్సుని బట్టి యివ్వనగును.

తలనొప్పి, పార్శ్వపునొప్పి ఉన్నట్లయితే శొంఠి గంధాన్ని కణతలకు పట్టువెయ్యండి. నయమవుతుంది.

వాత నొప్పులు గాని, ఆహావార నొప్పులు గాని ఉన్నట్లయితే శొంఠిని స్పిరిట్‌లో నూరి పట్టు వెయ్యండి. లేదా శొంఠి గంధంలో కొద్దిగా నల్లమందు కలిపి నొప్పిగల చోట దట్టంగా పట్టించి నిప్పు సెగతో కాచండి. పై నొప్పులు తగ్గుతాయి.

దగ్గు, శ్లేష్మం, ఎక్కిళ్ళు, గొంతుక నొప్పి వున్నట్లయితే శొంఠిని ఉష్ణద్రావణంలో అరగంట సేపు నాననిచ్చి—ఆ శొంఠిని నిప్పుల పైన కొద్దిగా కాల్చి— ... పై పొరను శుభ్రమైన చాకుతో గీచివేసి మెత్తగా చూర్ణం చేసి— ఆ చూర్ణాన్ని తగు మోతాదులో ఒకటి మొదలు నాల్గు చిన్నపుల ఎత్తు వరకు దినమునకు రెండు మూడు సార్లు పుచ్చుకుంటే పై బాధలు తగ్గుతాయి.

కొంచెం శొంఠిని తీసుకొని, పదిపన్నెండు గంటల సేపు మంచి ఆవు మజ్జిగలో నానబెట్టి— ఆ మజ్జిగతోనే ఆశొంఠిని మెత్తగా నూరి— సుమారు కుంకుడు గింజంత లేసి చొప్పున ఉదయం సాయంత్రం మూడు నాల్గు దినాలు పుచ్చుకున్నట్లయితే గ్రహణి, రక్తగ్రహణి కడుతుంది. లేదా వేడి అన్నం మీద నాలుగైదు చిన్నాల శొంఠి చూర్ణాన్ని వేసి దాని పైన సుమారు తులమెత్తు బాగా మరగిన నెయ్యివేసి ప్రథమకబళంతో పుచ్చుకుంటే గ్రహణి రక్తగ్రహణి కడతాయి.

శొంఠి, సోపు వేరు వేరుగా చూర్ణించి— సమభాగాలుగా కలిపి—ఆ చూర్ణాన్ని తగు మోతాదులో 1/8 (తులం మొదలు ¼ తులం వరకు) మూడు పూటలా మూడు నాల్గు దినాలు పుచ్చుకున్నట్లయితే నీళ్ళ విరేచనాలు కడతాయి. లేదా చిక్కగా తీసిన సొంటి గంధంలో తగు మాత్రం నల్లమందు కలిపి ఆ గంధాన్ని యినుపగరిటెలో ఉడికించి, సెనగగింజంత లేసి మాత్రలు చేసి— పూటకొక మాత్ర చొప్పున మూడు పూటలా పుచ్చుకుంటే నీళ్ళ విరేచనాలు కడతాయి.

శొంఠిని ఆవు పెరుగుతో నూరి— ఆ గంధాన్ని పెరుగులో కలుపుకొని త్రాగిన తుమ్మెదకాటు బాధ నివృత్తవుతుంది!

శొంఠి అధికంగా తింటే బాగా వేడి చేస్తుంది. గొంతుక బొంగురుపోతుంది.

దీని యొక్క దుర్గుణాలకు విరుగుళ్లు:—
1. చందనము 2. పంచదార 3. పాలు.

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి

కాలికుడియ్యాలని చెప్పి నన్ను గొల్కడకు తెచ్చారు.

అన్నయ్యా !

చదువుకునే రోజుల్లో విన్నో ఊహలతో గాలిమేడలు కట్టేదాన్ని — రాజకుమారుడి లాంటివాణ్ణి పెళ్ళాడి, దివ్యహర్మ్యాలలో స్వర్గసుఖాలను అనుభవించాలని ఎన్నో ఆనందాన్ని అనుభవించేదాన్ని, అన్నా ! నీ సాన్నిధ్యంలో, నీ అండలో వుంటే ఆ కలలన్నీ నిజమయ్యేవేమో.

కాని క్రూరవిధి నన్ను నీ నీడలోనుంచి తొలగించి — నిర్దాక్షిణ్యంగా, నన్ను క్రూరాతి క్రూరంగా శిక్షించింది.

ప్రపంచంలోని తెల్లవన్నీ పాలని నమ్మిన అమాయకురాలిని దైవం ఎంత క్రూరంగా శిక్షించాడో !

ఆ పాఠ్యసాహిత్యం ఎందుకు చదవాలి ?

తాత్కాలికోద్రేకంలో ఆ కామానికి ఎందుకు బలిఅయ్యాను !

అన్నయ్యా ? నా దురదృష్టానికి నేనే కర్తను. పంచిమందలో పెరుగని గొర్రె పులివాతపడికట్టయింది నా జీవితం

ప్రతి స్త్రీ అనుభవించే గృహిణీ జీవితం, మాతృత్వానికీ నేను నోచి పుట్టలేదు.

నా గర్భంలోని పిండాన్ని నేను దాచుకునే హక్కు నాకులేదు.

పాడులోకంకోసం — తల్లి మమతను కూడా చంపుకొని — దానిని బలిపెట్టి, హంతకిని కాబోతున్నా.

అన్నా ! నేను యీ ఆపరేషనునుంచి బ్రతుకుతాననే నమ్మకంలేదు. డాక్టరుకు కూడా అనుమానంగానే ఉన్నట్లు గ్రహించాను. నా జీవితానికిది తుదిఘట్టం.

అన్నా ! మీ ఋణం నేనెన్ని జన్మలకైనా తీర్చుకోలేను. మరుజన్మలో నీ కడుపున పుట్టాలని కోరుకుంటున్నా, నీకు నా విషయం ఏమీ తెలియనీయకుండా నా అడ్రసు కూడా రాయనందుకు క్షమించు. అమృతమూర్తి వదినెకు నా తుది నమస్కారములు. చిన్నారి పాపకు నా ముద్దులు. నీ అమృత హృదయానికివే నా కడసారి జోహారులు.

ఇట్లు,

నీ అభాగ్య సోదరి,

కమల

ఉత్తరం చదువుతున్నంత సేపూ నేనే లోకంలో వున్నానో తెలియదు. కన్నులనుండి కారుతున్న భాష్పాలతో ఉత్తరం తడిసింది. శరీరమంతా కంపించిపోయింది.

గూడులోంచి తరిమివేస్తుంటే — అతి దీనంగా విలపిస్తూ, విడువలేక విడువలేక పోతున్న పక్షికూనవలె — ఆరోజు నా చిన్నికమల పరితపించింది.

విధి క్రూరమైంది.

వికసించీ, వికసించని కమలాన్ని అతి క్రూరంగా తన కఠోరపాదాల క్రింద నలిపి రాచివేసింది.

ఆనాడు అమాయిక కమలను ఇంటి నుండి వెడలగొట్టకపోతే ఈ మహాఘోరం జరగకుండా వుండేది.

ఉత్తరం చదివి విమల నుర్ఛపోయింది. నా జీవితాన్ని శిరస్సుపై ధరించి పట్టిసాలు చేశావని విలపించింది.

నేను ఉద్రేకంలో పీడరు గారింటికి వెళ్ళాను. కాని ఆయన ఎక్కడకు వెళ్ళాడో ఎవరికీ తెలియదన్నారు.

ఆనాడేండ్లు గడిచినా పీడరుగారి జాడ ఎవరికీ తెలియలేదు.

